# గడువు ముగిసిన COVID-19 పరీక్షల గురించి తరచూ అడిగే ప్రశ్నలు

**ఎక్స్‌పైర్ అయిన లేదా గడువు ముగిసిన COVID-19 పరీక్షలను అప్పుడే పడేయకండి. బాక్సు మీద ఉన్న గడువు తేదీ దాటినప్పటికీ, మీ COVID-19 టెస్ట్ ఉపయోగించవచ్చో లేదో తెలుసుకునే కొన్ని మార్గాలు ఇక్కడ ఇచ్చాము.**

## గడువు ముగిసిన COVID-19 టెస్టును నేను ఉపయోగించవచ్చా?

ఉపయోగించవచ్చు. Washington State Department of Health (DOH, వాషింగ్టన్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్) గడువు ముగిసిన టెస్టులు ఉపయోగించడానికి అధికారిక ఆమోదం (ఇంగ్లీషులో) ఇచ్చింది. అయితే నాణ్యత నియంత్రణ పరీక్షలో ఆ టెస్ట్ పాస్ అవ్వాలి. దాని గురించి మేము క్రింద వివరించాము.

అంతేకాకుండా, U.S. Food and Drug Administration (FDA, ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్) కొన్ని COVID-19 టెస్టులకు నిలవవుంచే కాలాన్ని పొడిగించింది. దానివల్ల, ఆ బాక్స్ మీద మీకు కనిపించే గడువు తేదీకి బదులుగా కొత్త గడువు తేదీ అమలులోకి వస్తుంది. ఏయే టెస్టులకు కొత్త గడువు తేదీ ఉందో తెలుసుకోవడానికి మీరు FDA నిలవవుంచే కాలం పొడిగించిన టెస్టుల జాబితా (ఇంగ్లీషు మరియు స్పానిష్‌లో) చూడవచ్చు. DOH ప్రకారం, నాణ్యత నియంత్రణ పరీక్షలో పాస్ అయితే, కొత్తగా ఇచ్చిన గడువు తేదీ దాటిన టెస్టులను కూడా మీరు ఉపయోగించవచ్చు.

సారాంశం: పరికరం లోపల ఉన్న నాణ్యత నియంత్రణ తనిఖీలో పాస్ అయితే గడువు ముగిసిన టెస్టును కూడా మీరు ఉపయోగించవచ్చు.

## గడువు ముగిసిన COVID-19 టెస్ట్ నాకు సరైన ఫలితాలు ఇస్తుందో లేదో నేను ఎలా తెలుసుకోగలను?

మీ COVID-19 టెస్ట్ సరిగ్గా పనిచేస్తుందో లేదో తెలుసుకోవడానికి ఏమేమి చేయాలనే దాని గురించిన సూచనలతో టెస్ట్ వస్తుంది, దాన్నే "నాణ్యతా నియంత్రణ" అని కూడా అంటారు. టెస్ట్ సూచనల షీట్‌లోని టెస్టు ఫలితం విభాగంలో నాణ్యత నియంత్రణ ప్రక్రియ గురించిన వివరాలు సాధారణంగా ఉంటాయి. ఒక చిన్న పనిచేస్తే ఇంటివద్ద జరిపే అనేక టెస్టుల నాణ్యతా నియంత్రణ ప్రక్రియను పూర్తిచేయవచ్చు. టెస్టు కార్ట్రిడ్జ్‌లో నమూనా వేసినప్పుడు, దాని మీద ముద్రించబడివున్న "C" పక్కన ఉండే గీత కనిపిస్తుందో లేదో నిర్ధారించుకోవాలి. నాణ్యతా నియంత్రణ ప్రక్రియలో పాస్ కాకపోతే, ఆ టెస్టును మీరు పారేయాలి.

## ఒక టెస్టుని నిలవవుంచే కాలాన్ని పొడిగించాలని ఎలా నిర్ధారిస్తారు?

ఒక టెస్టును ఎంతకాలం ఉపయోగించవచ్చో పరిశీలించడానికి COVID-19 టెస్టుల తయారీదారులు అధ్యయనాలు చేయాల్సి ఉంటుంది. పొడిగించిన గడువు తేదీలు ఆమోదించడం కోసం ఈ డేటాను FDA పరిశీలిస్తుంది. COVID-19 టెస్టులు ఎంతకాలం నిలుస్తాయి అనేదానికి సంబంధించి ఎక్కువ సమాచారం అందుబాటులోకి వచ్చే కొద్దీ, వాటిని నిలవవుంచే కాలం పొడిగించడం కూడా మామూలు అయిపోతుంది.

ఈ సమాచారం చదివిన తర్వాత, బాక్సు మీద ఉండే గడువు తేదీని బట్టి టెస్టుల గడువు తీరిందని అనిపించే టెస్టులను మీరు ధైర్యంగా ఉపయోగించగలుగుతారని మేము నమ్ముతున్నాం. మీ COVID-19 టెస్టును ఉపయోగించవచ్చో లేదో తెలుసుకోవడానికి ఏం చేయాలో

ఈ పత్రాన్ని మరొక ఫార్మాట్‌లో అభ్యర్థించడానికి, 1-800-525-0127 కు కాల్ చేయండి. బధిరులైన లేదా వినికిడి లోపం ఉన్న వినియోగదారులు, దయచేసి 711 (Washington Relay) కు కాల్ చేయండి లేదా civil.rights@doh.wa.gov కు ఇమెయిల్ పంపండి.

DOH 421-037 February 2023 Telugu

ఇప్పుడు మీకు తెలుసు: నాణ్యతా నియంత్రణ కోసం పరీక్షా సూచనలు పాటిస్తే సరిపోతుంది. నాణ్యతా నియంత్రణలో టెస్టు పాస్ అయితే, అది ఇంకా సురక్షితంగానే ఉందని, దానిని ఉపయోగించవచ్చని అర్థం.

మన సమాజాలను సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంచడం కోసం మీరు చేస్తున్న పనులన్నిటికీ ధన్యవాదాలు!

ఈ పత్రాన్ని మరొక ఫార్మాట్‌లో అభ్యర్థించడానికి, 1-800-525-0127 కు కాల్ చేయండి. బధిరులైన లేదా వినికిడి లోపం ఉన్న వినియోగదారులు, దయచేసి 711 (Washington Relay) కు కాల్ చేయండి లేదా civil.rights@doh.wa.gov కు ఇమెయిల్ పంపండి.

DOH 421-037 February 2023 Telugu